ఘనంగా గణతంత్ర వేడుకలు



జెడ్పీ కార్యాలయంలో జెండావందనం చేస్తున్న చైర్మన్ శ్రీనివాసులు, సీఈఓ ప్రభాకర్‌రెడ్డి

చిత్తూరు కార్పొరేషన్: గణతంత్ర వేడుకలను ప్రభుత్వ, ఉద్యోగ సంఘాల కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు. హెచ్‌ఓడీలు జెండా ఎగురవేశారు.

- జెడ్పీ కార్యాలయంలో జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, సీఈఓ ప్రభాకర్‌రెడ్డి జెండా ఆవిష్కరించారు. అనంతరం గాంధీ, అంబేడ్కర్, బాబురాజేంద్రప్రసాద్ చిత్రపటాలకు పూలమాలలు వేసి, నివాళులర్పించారు. చివరిగా జెడ్పీ కార్యాలయ స్వీపర్లు సుధాకర్, ఆదిలక్ష్మిని సన్మానించారు. వైస్ చైర్మన్లు, ధనంజయ రెడ్డి, రమ్య, పీఆర్ ఎస్ఈ చంద్రశేఖర్‌రెడ్డి, ఈఈ రమణయ్య , వైఎస్సార్ సీపీ నాయకులు భూపేష్ గోపీనాథ్ పాల్గొన్నారు.
- స్థానిక గిరింపేటలోని జిల్లా స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో డీఐజీ గిరిబాబు జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా రిజిస్ట్రార్ శ్రీనివాసరావు, సబ్‌రిజిస్ట్రార్ రహమతుల్లా, ఇన్‌చార్జి సబ్‌రిజిస్ట్రార్ వినోద్, ఎస్ఏ అహ్మద్‌బాషా తదితరులు పాల్గొన్నారు.
- ట్రాన్స్‌కో రూరల్, అర్బన్ ఈఈ కార్యాలయాలు, జిల్లా స్టోర్స్‌లో ఈఈ హరి, ఇన్‌చార్జి ఈఈ పద్మనాభ పిళ్లై, డీఈ జయప్రకాష్‌లు జెండా వందనం చేశారు. అర్బన్ ఈఈ కార్యాలయంలో సంతపేట ఏఈ బాలచంద్ర, రూరల్ జూనియర్ ఇంజినీర్ యువశేఖర్‌తో పాటు ఉత్తమ సేవలు అందించిన మొత్తం 60 మందికి పురస్కారాలను పద్మనాభపిళ్లై చేతుల మీదుగా అందజేశారు.
- జిల్లా నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం కార్యాలయంలో ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుబ్రమణ్యం, జిల్లా అధ్యక్షుడు హరికృష్ణ జెండా వందనం చేశారు. సీపీఐ కార్యాలయంలో జిల్లా కార్యదర్శి నాగరాజన్ జెండాను ఆవిష్కరించారు.

చిత్తూరు మండలంలో..

చిత్తూరు రూరల్: మండలంలో గురువారం గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు జాతీయ పతకాన్ని ఎగుర వేసి, వందనం చేశారు. అలాగే చిత్తూరు ఆర్టీసీ బస్టాండ్‌లో ఆర్టీసీ వైస్ చైర్మన్ విజయానందరెడ్డి జెండా ఆవిష్కరించారు. పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు. అనంతరం ఆర్టీసీ కార్మికులు, ఉద్యోగులకు బహుమతులు, ప్రశంస పత్రాలు అందజేశారు. డిపో అధికారులు జగదీష్, అల్తాఫ్, చిరంజీవి పాల్గొన్నారు. తాళంబేడు సచివాలయం వద్ద సర్పంచ్ అమర్‌నాథ్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు జాతీయ జెండాను ఎగురవేశారు.

మున్సిపల్ కార్యాలయంలో...

చిత్తూరు అర్బన్: మున్సిపల్ కార్యాలయంలో గురువారం గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. కమిషనర్ జె అరుణ జాతీయ జెండాను ఆవిష్కరించి వందన సమర్పణ చేశారు. మున్సిపల్ కార్యాలయంలోని గాంధీ విగ్రహానికి నగర మేయర్ ఎస్ అముద, కమిషనర్ అరుణ, డిప్యూటీ మేయర్లు ఆర్. చంద్రశేఖర్, రాజేష్ కుమార్ రెడ్డి, కార్పొరేటర్లు, అధికారులు పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సహాయ కమిషనర్ గోవర్ధన్, ఎంఈ ధనలక్ష్మి, ఎంహెచ్ లోకేష్, ఏసీపీ రామకృష్ణుడు, మేనేజర్ ఉమామహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

న్యాయస్థానాల సముదాయంలో..

జిల్లా న్యాయస్థాన సముదాయంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి భీమారావు జాతీయ జెండాను ఎగురవేశారు. గాంధీకి నివాళులర్పించారు.

డీటీసీలో..

నగరంలోని డీటీసీ కార్యాలయంలో జాతీయ జెండాకు డీటీసీ బసిరెడ్డి వందనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంవీఐలు రాజేశ్వరరావు, వాసుదేవరెడ్డి, శివరెడ్డి, మధుసూధన్, శివకుమార్, గాయత్రి, శ్వేత, భాగ్యశ్రీ తదితరులు పాల్గొన్నారు.

39వ వార్డులో...

చిత్తూరు మేయర్ ఎస్.అముద 39వ వార్డులోని ప్రాథమిక పాఠశాల, వార్డు సచివాలయం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు. చిన్నారులకు మిఠాయిలు పంచిపెట్టారు.

గుడిపాలలో..

గుడిపాల: మండలంలో గణతంత్ర వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. రెవెన్యూ కార్యాలయం వద్ద తహసీల్దార్ బాబూరాజేంద్రప్రసాద్, ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఎంపీడీఓ ఉపేంద్ర, ఎంపీపీ ప్రసాద్‌రెడ్డి, వసంతాపురం సచివాలయం వద్ద సర్పంచ్ రజినీకాంత్, పీహెచ్‌సీ వద్ద డాక్టర్ సుకన్య, పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్ఐ రాజశేఖర్, సింగిల్‌విండో కార్యాలయం వద్ద సీఈఓ సెల్వం, వ్యవసాయ కార్యాలయం వద్ద ఏఓ మాధవి, ఎమ్మార్సీలో ఎంఈఓ రామ్‌నాయక్ జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు. నరహరిపేట జెడ్పీ హైస్కూల్‌లో హెచ్ఎం సబర్మతి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు.

కాణిపాకంలో..

కాణిపాకం(యాదమరి): కాణిపాకం శ్రీవరసిద్ది వినాయక స్వామి ఆలయ కార్యాలయంలో చైర్మన్ మోహన్ రెడ్డి, ఈఓ వెంకటేశు ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఉదయం కార్యాలయంపై జెండాను ఎగుర వేసి జెండా వందనం చేశారు. ఏఈఓలు ఎస్వీ కృష్ణారెడ్డి, విద్యాసాగర్‌రెడ్డి, పర్యవేక్షకులు కోదండపాణి, శ్రీధర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

బంగారుపాళెం: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఏఓ శ్రీధర్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ బెన్నురాజ్, పోలీస్‌స్టేషన్ వద్ద సీఐ నరసింహారెడ్డి జాతీయ జెండా ఎగురవేశారు. మండలంలోని నల్లంగాడు గ్రామ సచివాలయంలో సర్పంచ్ ధనుంజయరావు, సిబ్బంది మాజీ సైనికులను సన్మానించారు.

ఐరాలలో..

ఐరాల: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సుశీలమ్మ ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాను ఎగుర వేసి, వందనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మోహన్, పార్టీ నేతలు పాల్గొన్నారు.

పూతలపట్టులో..

పూతలపట్టు: మండలంలో గణతంత్ర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ప్రతి కార్యాలయంలో జాతీయజెండా రెపరెపలాడింది. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ గౌరి సిబ్బందితో కలిసి జాతీయ జెండాకు వందనం చేశారు.

తవణంపల్లెలో ..

తవణంపల్లె: మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ గీతారెడ్డి, వైస్ ఎంపీపీ శోభారెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు భారతి జెండా ఎగురవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

యాదమరిలో..

యాదమరి: మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో జరిగిన గణతంత్ర వేడుకల్లో జెడ్పీ వైస్ చైర్మన్ ధనంజయ రెడ్డి, ఎంపీపీ సురేష్ పాల్గొని జెండాను ఎగుర వేసి వందనం సమర్పించారు. స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాల గురించి మననం చేసుకున్నారు.



జెండా ఎగుర వేస్తున్న ఆర్టీసీ వైస్ చైర్మన్ విజయానందరెడ్డి



తాళంబేడులో..



జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయంలో..



గాంధీ పటం వద్ద నివాళులర్పిస్తున్న జిల్లా జడ్జి



4వ తరగతి ఉద్యోగుల సంఘ కార్యాలయంలో..






చిత్తూరులో జెండాకు వందనం చేస్తున్న మేయర్ అముద, తవణంపల్లెలో, గుడిపాలలో..., చిత్తూరు మున్సిపల్ కార్యాలయంలో జెండా ఎగుర వేస్తున్న కమిషనర్ అరుణ






కాణిపాకం : ఆలయం వద్ద జెండా ఎగురవేస్తున్న ఆలయ చైర్మన్ మోహన్ రెడ్డి, బంగారుపాళెం: నల్లంగాడు సచివాలయంలో.. ఐరాలలో ..., పూతలపట్టు: ఎంపీడీఓ కార్యాలయంలో..

చిత్తూరు చరిత్రలో నిలిచిపోయేలా..



బెలూన్లను ఎగుర వేస్తున్న ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

- 50 అడుగుల మువ్వన్నెల జెండా ఆవిష్కరణ

చిత్తూరు అర్బన్: నగర చరిత్రలో నిలిచిపోయేలా... నగరం నడిబొడ్డున... గాంధీ విగ్రహ కూడలి వద్ద 50 అడుగుల భారీ జాతీయ జెండా స్థూపాన్ని శాశ్వతంగా ఏర్పాటు చేశామని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. చిత్తూరు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహ కూడలిలో ఏర్పాటు చేసిన భారీ జాతీయ జెండాను గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆయన ఆవిష్కరించారు. జాతీయ నాయకులకు నివాళులర్పించారు. భారతదేశ స్వేచ్ఛ భావాలను ప్రతిబింబిస్తూ గాలిలోకి పావురాలు, జాతీయ జెండా రంగులతో కూడిన బెలూన్లను ఎగరవేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నగర ప్రజలకు ఆహ్లాదకర వాతావరణ కల్పించేందుకు వీలుగా నగరంలో కూడళ్లను అభివద్ధి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మేయర్ ఎస్ అముద, డిప్యూటీ మేయర్లు ఆర్ చంద్రశేఖర్, రాజేష్ కుమార్ రెడ్డి, కమిషనర్ జె అరుణ, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, నగరపాలక అధికారులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు



గుడిపాల: గడప గడప కార్యక్రమంలో బుక్‌లెట్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

- ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

గుడిపాల: వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందజేస్తుందని చిత్తూరు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అన్నారు. శ్రీరంగం పల్లె పంచాయతీలో గురువారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తూ, స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు ఉత్సాహంగా పాల్గొని, తమకు అందుతున్న పథకాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహిస్తున్న గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంతో ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరించడానికి వీలు కలుగుతుందన్నారు. దేశం గర్వించేలా సచివాలయ వ్యవస్థతో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సుపరిపాలన అందిస్తున్నారన్నారు. పేద ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి విప్లవాత్మకమైన పథకాలను అమలు చేశారని చెప్పారు. గత ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల్లో 98 శాతం ఇప్పటికే అమలు చేశామన్నారు. గత టీడీపీ పాలనలో పథకాలు మంజూరు కావాలంటే జన్మభూమి కమిటీల చుట్టూ తిరగాల్సి వచ్చేదన్నారు. ఇప్పుడా పరిస్థితి లేదని, అర్హత ఉంటే పథకాలు ఇంటి వద్దకే వస్తున్నాయన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ప్రసాద్ రెడ్డి, జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ రమ్య, వైఎస్సార్ సీప మండల కన్వీనర్ జనార్దన్, సింగిల్‌విండో అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు సుధాకర్‌నాయుడు, రజినీకాంత్, పాలరాజ్, ప్రేమ్‌కుమార్, చిన్నరాజ్, శేఖర్, సంపత్, శ్యామ్, లడ్డురెడ్డి, నీల్‌రాజ్, మణి, దావిద్, సాయి, శిలంబరసన్, విక్కి, చిట్టిబాబు, చంద్రబాబు, శశికుమార్, మురుగేషన్, ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు భూమిపూజ



దిగువగూబలవారిపల్లెలో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న పార్టీ నేతలు

ఐరాల: మండలంలోని వేదగిరివారిపల్లె పంచాయతీలోని ఎగువగూబలవారిపల్లె, అరుంధతివాడ, దిగువగూబలవారిపల్లెలో గురువారం అభివృద్ధి పనులకు పార్టీ నాయకుడు కె.చంద్రశేఖర్ భూమిపూజ చేశారు. ఆయన మాట్లాడుతూ ఇటీవల పంచాయతీలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్ బాబుకు ఎగువగూబలవారిపల్లె, దిగువగూబలవారిపల్లె గ్రామాల ప్రజలు డ్రైనేజీ నిర్మించాలని, సీసీ రోడ్డు వేయాలని విజ్ఞప్తి చేశారు. స్పందించిన ఎమ్మెల్యే ఎగువగూబలవారిపల్లెలో రూ.3 లక్షలతో డ్రైనేజీ, అరుంధతివాడలో రూ.3 లక్షలతో డ్రైనేజీ, రూ.1.5 లక్షల అంచనాతో సీసీ రోడ్డు, దిగువగూబలవారిపల్లెలో రూ.3 లక్షలతో సీసీ రోడ్డు పనులు ప్రారంభించినట్లు పార్టీ నాయకులు తెలిపారు. పంచాయతీకి రూ.10.5 లక్షలు ఎమ్మెల్యే మంజూరు చేశారన్నారు. పార్టీ నేతలు జనార్దన్, నరేష్‌కుమార్, వెంకటప్ప, గురవయ్య, రామ్మూర్తి, సచివాలయ కన్వీనర్లు కుమారి, కరుణాకర్, పంచాయతీ కార్యదర్శి బేబి, ఇంజినీరింగ్ అసిస్టెంట్ శ్రీరామ్ పాల్గొన్నారు.

ఘనంగా కుంభాభిషేకం



అమ్మవారి దర్శనం కోసం బారులు తీరిన భక్తులు

బంగారుపాళెం: మండలంలోని పెరుమాళ్లపల్లెలో గురువారం బోయకొండ గంగమ్మ ఆలయ కుంభాభిషేకం శాస్త్రోక్తంగా నిర్వహించారు. నూతనంగా నిర్మించిన ఆలయంలో అమ్మవారి విగ్రహం ప్రతిష్టించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం చేశారు. ఆలయ నిర్మాణ దాతలు లీలావతి, సుబ్రమణ్యం కుటుంబ సభ్యులు, స్థలదాత ప్రవీణ్‌రెడ్డి, సర్పంచ్ సుష్మ, గ్రామస్తులు పాల్గొన్నారు.

చిత్తూరు పోక్సో కోర్టు న్యాయమూర్తిగా శాంతి

చిత్తూరు అర్బన్: నగరంలోని పోక్సో(పిల్లలపై జరిగే లైంగిక దాడుల విచారణ) కోర్టు న్యాయమూర్తిగా ఎస్.శాంతిని నియమిస్తూ రాష్ట్ర హై కోర్టు ఉత్తర్వులు జారీచేసింది. ప్రస్తుతం చిత్తూరులోని ఆరో అదనపు జిల్లా, సెషన్స్ న్యాయమూర్తిగా ఉన్న ఈమెను.. పోక్సో కోర్టుకు బదిలీ చేశారు. ఆరో అదనపు జిల్లా కోర్టు ఇన్‌చార్జ్‌గా సైతం శాంతి వ్యవహరించనున్నారు.

నేడు సంక్రాంతిపల్లెలో ఎమ్మెల్యే పర్యటన

బంగారుపాళెం: మండలంలోని సంక్రాంతిపల్లె గ్రామ సచివాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే ఎంఎస్ బాబు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు మండల కన్వీనర్ రామచంద్రారెడ్డి తెలిపారు. ఉదయం 9.30 గంటలకు కార్యక్రమం ప్రారంభం అవుతుందన్నారు. ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులకు వివరించి, ప్రజల సమస్యలను తెలుసుకోనున్నట్లు తెలిపారు.

విద్యాసామగ్రి వితరణ

ఐరాల: మండలంలోని నాగవాండ్లపల్లె అంగన్‌వాడీ కేంద్రంలోని చిన్నారులకు గురువారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆశాకార్యకర్త సునీత పిల్లలకు పలకలు, నోట్‌బుక్స్ వితరణ చేశారు. అనంతరం పిల్లలకు స్వీట్స్ పంచిపెట్టారు. కార్యక్రమంలో సచివాలయ సెక్రటరీ హరి, వెల్ఫేర్ అసిస్టెంట్ నాగరాజు పాల్గొన్నారు.

వేడుకగా వసంత పంచమి



సాహితీ ప్రియులను సన్మానిస్తున్న నిర్వాహకులు

గుడిపాల: మండల కేంద్రంలోని సీఎస్ఆర్ కళాశాలలో గురువారం వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కవులు, సాహితీ ప్రియులను జ్ఞాపికలతో సత్కరించారు. డాక్టర్ మేడసాని మోహన్, గుమ్మడి జయరాం, తులసిరామ్ నాయుడు, కళాశాల అధినేత లోకేష్, ప్రిన్సిపల్ శరత్ చంద్ర, కళాశాల ప్రధానాచార్యులు రామచంద్ర, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి అర్జున్ పాల్గొన్నారు.

ఆటవస్తువుల బహూకరణ



చిత్తూరు కార్పొరేషన్: స్థానిక సంతపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మాజీ ఎమ్మెల్యే గోపినాథ్ కుమారుడు, వైఎస్సార్‌సీపీ నాయకుడు భూపేష్ గోపినాథ్ విద్యార్థులకు ఆటవస్తువులను బహూకరించారు. బాల్యం నుంచి పిల్లలు క్రీడల్లో పాల్గొనాలని తెలిపారు. పాఠశాల అభ్యున్నతి కోసం తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.

సేవలకు ప్రశంస

చిత్తూరు కలెక్టరేట్: ఉత్తమ సేవలకు ప్రశంసలు లభించాయి. జిల్లా కేంద్రంలో గురువారం జరిగిన గణతంత్ర వేడుకల్లో కలెక్టర్ హరినారాయణన్ చేతుల మీదుగా పలువురు అధికారులు, సిబ్బంది ప్రశంసాపత్రాలు అందుకున్నారు.



పార్థసారథి (డీటీ, కలెక్టరేట్)



శేషగిరి (ఇనాం తహసీల్దార్, కలెక్టరేట్)



గుణశేఖర్‌రెడ్డి, (డీటీ, కలెక్టరేట్)



కలెక్టర్ నుంచి అవార్డు అందుకుంటున్న వీఆర్వో సంఘం జిల్లా అధ్యక్షులు బాలాజీరెడ్డి



శ్రీనివాసమూర్తి (డీటీ, కలెక్టరేట్) | యుగేష్ (కలెక్టర్, క్యాంప్ క్లర్క్) | ఉమాపతి, (ఎన్నికల విభాగం, కలెక్టరేట్) | మంజులా (ఎన్నికల విభాగం, కలెక్టరేట్) | మనోజ్‌కుమార్ (ఎన్నికల విభాగం) | వెంకటమునిరత్నం (సూపరింటెండెంట్) | రవిగణేష్, (సీనియర్ అసిస్టెంట్, ఎస్ఎస్ఏ) | సురేంద్రరెడ్డి (సీనియర్ అసిస్టెంట్, జెడ్పీ)



హరి (ఈఈ, విద్యుత్‌శాఖ) | వినాయకరెడ్డి (సైనిక్ వెల్ఫేర్ శాఖ) | జాఫర్‌బాషా (మైనారిటీ వెల్ఫేర్) | వినోద్, (సూపరింటెండెంట్) | శ్రీనివాసరావు (సీనియర్ అసిస్టెంట్) | శివశంకర్, (ఫీల్డ్ ఆఫీసర్, ఐసీడీఎస్) | ప్రతాప్‌రెడ్డి (ఎస్ఐ, జీఎన్ఆర్‌పేట) | చంద్రకళ (ఆరోగ్యమిత్ర)



శ్వేత (మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్) | శ్రీవాణి(అధికారి, డీఎం అండ్ హెచ్ ఆఫీస్) | శివారెడ్డి(మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్) | మద్దయ్య ఆచ్చారి (సీఐ) | భాస్కర్ (సీఐ, చిత్తూరు) | మధు(రెవెన్యూ ఇన్ స్పెక్టర్) | మల్లికార్జున(ఎస్ఐ, చిత్తూరు) | అనిల్‌కుమార్ (ఎస్ఐ)



మంజునాథ్ (ఎస్ఐ) | జోగేంద్ర (ఎస్ఈబీ సీఐ) | ఖాదర్‌బాషా (ఏఎస్ఐ) | ధనలక్ష్మి (ఎంఈ, చిత్తూరు కార్పొరేషన్) | చిన్నయ్య (ఎస్ఐ, చిత్తూరు కార్పొరేషన్) | వేలు (సీసీ, చిత్తూరు కార్పొరేషన్) | చంద్రమోహన్ (అటెండర్) | ఫిలిప్‌కుమార్ (ఏసీ, జీఎస్టీఓ)